


2లో

## పొలాల్లో పులి...అప్రమత్తంగా ఉండాలి మరి..!


# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

ఆగష్టు : 31 ఆదివారం సంపుటి : 29 సంచిక : 201


## శ్రీశైలాన్ని మార్కాపురంలో కలపాలన్న ప్రతిపాదనలేదు



– మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి

అగ్ని న్యూస్, ఒంగోలు (ఆగస్ట్ 30): శ్రీశైలాన్ని మార్కాపురంలో కలపాలన్న ప్రతిపాదన లేదనీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు.శ్రీశైలం ఆలయాన్ని మార్కాపురం జిల్లాలో కలపాలని మీడియాలో వస్తున్న ప్రచారాల పై స్పందించిన మంత్రి స్వామి మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలం ఆలయాన్ని వివాదాల్లోకి లాగడం మంచిదికాదని, కొంతమంది రెండు జిల్లాల మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. మార్కాపురం,యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, దర్శి పశ్చిమ ప్రాంతాలను మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు ప్రతిపాదించామని అన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటుకు సంబంధించి వస్తున్న ప్రతిపాదనలపై మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంటుందని, ప్రజలెవరు ఆందోళన చెందవద్దని అన్నారు.వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఈ అంశంపై ఎవరూ మీడియాలో దుష్ప్రచారం చేయొద్దని మంత్రి కోరారు.

### హిందువుల మనోభావాలను కించపరుస్తున్న

## కూటమి ప్రభుత్వం



**– 100 సంవత్సరాల రావి చెట్టు తొలగించడం పట్ల నిరసన తెలిపిన విహెచ్ పి, ఆర్ ఎస్ ఎస్, బ్రాహ్మణ సంఘాలు**

అగ్ని న్యూస్,ఒంగోలు (ఆగస్ట్ 30): హిందువుల ఓట్లు వేయించుకుని హిందువులు పూజించే ముంగమూరు రోడ్డు లోని 100 సంవత్సరాల కు పైగా గల రావి చెట్టును అర్ధరాత్రి కొట్టి వేయడం దుర్మార్గం అని విహెచ్ పి, ఆర్ ఎస్ ఎస్, హిందూ, బ్రాహ్మణ సంఘాలు నిరసనను 2లో

# పలు పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేసిన ఎస్పీ ఏ.ఆర్ దామోదర్




- వివిధ రికార్డుల పరిశీలన... నమోదైన కేసుల వివరాలపై ఆరా
- పెండింగ్ కేసులపై నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలి
- శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి
- స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసే డ్రోన్ పోలీసింగ్ చేపట్టాలని ఆదేశం

అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్ట్ 30): పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి పెద్దారవీడు,మార్కాపురం టౌన్,రూరల్ పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ శనివారం తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో భాగంగా పోలీసు స్టేషన్ ల ఆవరణాన్ని, స్టేషన్ లలోని లాకప్, కంప్యూటర్ గది, రైటర్ రూం, రిసెప్షన్ కౌంటర్ లను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలు ఎల్లప్పుడూ ఆహ్లాదంగా ఉండే విధంగా చూడలని సూచించారు.స్టేషన్ పరిధిలో నేర, శాంతి భద్రతల పరిస్థితి గురించి,ఎక్కువగా నేరాలు జరిగే ప్రాంతాల గురించి అధికారులను ఆరా తీశారు. పోలీసు స్టేషన్లలో పెండింగ్ లో ఉన్న కేసులు, ఇటీవలి కాలంలో నమోదు కాబడిన ముఖ్యమైన కేసులకు సంబంధించిన దర్యాప్తులో భాగంగా కేసు ఫైల్స్ ను,పెండింగ్ ట్రయల్లో ఉన్న కేసులు, స్టేషన్ లో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను పరిశీలించి, నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని, ప్రతి కేసుకు సంబంధించి క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని పలు సూచనలు, సలహాలు చేశారు. మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, మహిళలు,పిల్లలపై జరిగే అకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పోలీస్ స్టేషన్ల లోగల సీసీ కెమెరాలను పరిశీలించి వాటి పనితీరుపై ఆరా తీశారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇతర శాఖల సమన్వయముతో ప్రత్యేక రోడ్డు భద్రత చర్యలను తీసుకోవాలని, రహదారులపై గతంలో ఎక్కువగా ప్రమాదాలు సంభవించిన ప్రాంతాలను బ్లాక్ స్పాట్లగా గుర్తించి, డేంజర్ బోర్డులను ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు జరగకుండా వాహనాలకు రేడియం స్టిక్కర్స్ అతికించుకునే విధంగా వాహనదారులకు, ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై గ్రామాలలో కూడా అవగాహన కల్పించాలని అధికారులకు పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు సైబర్ మోసలపై, గంజాయి,మాదక ద్రవ్యాల పట్ల జరుగు అనర్ధాలపై, రోడ్డు భద్రత నియమాలు, హెల్మెట్ పై అవగాహన, సీసీ కెమెరాలు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే వాటిని ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలను ప్రోత్సహించాలాన్నారు. సిసిటిఎన్ఎస్ లో ఎఫ్ఐఆర్ నుండి కోర్ట్ డిస్పోజల్ వరకు ప్రతి ఒక్క ఫైల్ ను అప్డేట్ చేయాలని 2లో

## పలు పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేసిన ఎస్పీ ఏ.ఆర్ దామోదర్

మొదటి పేజీ తరువాయి

ఐజి ఆదేశించారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. డయల్ 100 కాల్స్ పై వెంటనే స్పందించి, సంఘటన ప్రదేశానికి త్వరగా చేరుకొని బాధితులకు న్యాయం చేయాలన్నారు. మార్కాపురం టౌన్ లో ట్రాఫిక్ సమస్యలు లేకుండా ట్రాఫిక్ ను క్రమబద్ధీక రించాలన్నారు. గ్రామాల్లో ప్రజలతో నిత్యం మమేకమవుతూ, వారి సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కరణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. సిబ్బంది పని తీరు, వారి సమస్యలుపై ఆరా తీశారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించా లన్నారు. వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని, సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో సిబ్బంది స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్లో రిపోర్ట్ చేసిన సిబ్బంది, తమ బదిలీల పట్ల జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబ సభ్యులకు చేరువగా వచ్చే విధంగా బదిలీ చేసినందుకు వారు హర్షం వ్యక్తం చేశారు.ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు.జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పి యు. నాగరాజు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘువేంద్ర, మార్కాపురం సిఐ సుబ్బారావు, మార్కాపురం టౌన్ ఎస్సై సైదు బాబు, మార్కాపురం రూరల్ ఎస్సై అంకమ్మరావు, మార్కాపురం ట్రాఫిక్ ఎస్సై అహరోను, సిబ్బంది ఉన్నారు.

## పొలాల్లో పులి...అప్రమత్తంగా ఉండాలి మరి..!

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, కంభం (ఆగస్ట్ 30): గ్రామాల్లో పులి అడుగుజాడలు కనిపిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎఫ్ఆర్ఓ మధుప్రియాంక సూచించారు. బేస్తవారిపేట మండలంలోని పూసలపాడు, ఒందుట్ల, చెట్టిచర్ల, జేబీకే పురం, లక్ష్మీపురం గ్రామాల్లో పులి పాద ముద్రలను గుర్తించామని ఆమె చెప్పారు. పులి, చిరుత పులి సంచరిస్తున్నట్లు పాదముద్రలు గుర్తించామన్నారు. దరగ కొండ నుంచి బేస్తవారిపేట మండలంలోని పూసలపాడు పరిసర ప్రాంతాల్లోకి పులి వెళ్లినట్లు నిర్ధారణ అయిందన్నారు. రైతులు రాత్రి వేళల్లో పొలాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కంచెల వద్ద వలలు,విద్యుత్ పెట్టవద్దనిరైతులకు అవగాహన కల్పించారు పశువులపై దాడి చేస్తే వాటి దగ్గరకు వెళ్లకుండా ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. పలుచోట్ల ట్రాప్‌కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓలు ఆనందరావు, రంగారెడ్డి, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## హిందువుల మనోభావాలను కించపరుస్తున్న కూటమి ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేశాయి. హిందువులు ప్రతి కార్యక్రమానికి ముందు రావి చెట్టుకు పూజలు చెస్తే మేలు జరుగుతుందని విశ్వసిస్తారు. ఒంగోలు నగరమే కాకుండా నగరానికి చుట్టు పక్కల గ్రామాల వారు కూడా వచ్చి ఆ చెట్టుకు పూజలు చేసి తమ ఇళ్లలో కార్యక్రమాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని హిందూ సంఘాల నాయకులు తెలిపారు. అటువంటిది దుర్మార్గం గా ఎవరికి చెప్పకుండా 29 తేది రాత్రి అందరు నిద్రపోయే సమయంలో రావి చెట్టును నరికి వేశారు అని దుయ్యబట్టారు. ఈ దుర్మార్గపు చర్యకు నిరసనగా, విశ్వ హిందు పరిషత్, ఆర్ ఎస్ ఎస్, హిందూ సంఘాలు, బ్రాహ్మణ సంఘాలు శనివారం భారీ ఎత్తున నిరసన ధర్నాలు చేపట్టారు ఈ సంఘాలకు సంబందించిన వారు మేము పూజించే రావి చెట్టును ఎందుకు దుర్మార్గం నరికేసారని నగర, జిల్లా అధికారులను నిలదీస్తున్నారు. హిందువులంటే మీకు ఎందుకంత చులకనగా చూస్తున్నారని తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు.చెట్టును తొలగించిన అధికారుల మీద చర్యలు తీసుకోవాలని, మరలా కొత్త చెట్టును నాటాలని హిందూ సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.




## మెగా డి.యస్సీ లో సత్తా చాటిన గొర్రెల కాపరి బిడ్డ



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(ఆగస్ట్ 30): మండలంలోని గంగపాలెం పంచాయతీ పరిధి లోని అయ్యంబొట్లపల్లి గ్రామానికి చెందిన తోకల. ఆవులయ్య -శంభమ్మ ల చిన్న కుమారుడు తోకల.గంగయ్య ఇటీవల విడుదల చేసిన 2025 మెగా డియస్సీలో గుంటూరు జిల్లాలో యస్ జి టీ విభాగంలో 83.9 మార్కులు 102 ర్యాంక్ సాధించి ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు.తోకల. గంగయ్య 1998 జులై 9 వ తేదీన యర్రగొండపాలెం మండలం లోని అయ్యంబొట్లపల్లి లో పేద గొర్రెల కాపరి కుటుంబం లో జన్మించారు.1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు అయ్యంబొట్లపల్లి లోని ప్రాథమిక పాఠశాలలో చదువుకున్నారు.6వ తరగతి కొత్త గోళ్ళవిడిపి ప్రాథమికోన్నత పాఠశాలలో పూర్తి చేశారు.ఆ తరువాత గుంటూరు జిల్లా బొల్లాపల్లి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదో తరగతి వరకు చదువుకున్నారు. ఇంటర్మీడియట్ మోడల్ స్కూల్ లో పూర్తి చేశారు. ఆ తరువాత కృష్ణా జిల్లాలోని జగ్గయ్యపేట మండలంలో ఉన్న చిల్లకల్లులో డాక్టర్.డి. యస్. కొఠారి కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ లో టీటీసీ పూర్తి చేశారు. 2018 డియస్సీ లో పోస్ట్ రాకపోయినా నిరాశ చెందక 2022 నుంచి అవనిగడ్డ లో రూమ్ తీసుకుని కసి,పట్టుదలతో చదివి 2025 మెగా డియస్సీ లో యస్జిటీ లో ఉపాధ్యాయ పోస్టు సాధించటం ఆనందంగా ఉందని గంగయ్య తెలిపారు.



## మద్యానికి డబ్బులు ఇవ్వలేదని వ్యక్తి ఆత్మహత్య

అగ్ని న్యూస్, కంభం (ఆగస్ట్ 30): బివి పేట మండలానికి చెందిన భూతపాటి జగన్(28) అనే వ్యక్తి మద్యానికి బానిసై డబ్బులు ఇవ్వలేదని మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జరిగింది. శుక్రవారం స్థానిక ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపిన వివరాల మేరకు మండలంలోని కూలి పనులకు వెళ్లే ఓ వ్యక్తి మద్యం కోసం భార్యను డబ్బులు అడగగా డబ్బులు లేవని చెప్పడంతో మనస్థాపన చెంది గురువారం సాయంత్రం విషపూరితమైన రసాయనాన్ని తాగాడు. పరిస్థితి విషమంగా మారడంతో మొదట కంభం ప్రభుత్వాసుపత్రికి తరలించి తర్వాత మార్కాపురం, ఒంగోలు రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా శుక్రవారం మృతి చెందినట్లుగా పోలీసులు తెలిపారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



## ఐ ఎస్ ఐ మార్క్... తయారీ తేదీ లేని గ్యాస్ పైపులను కొనుగోలు చేయవద్దు

అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్ట్ 30): గృహ అవసరాల కోసం గ్యాస్ వినియోగించే వారందరూ తయారీ, ఎక్స్పయిరీ డేట్ లేని, ఐ ఎస్ ఐ మార్క్ లేని గ్యాస్ పైపులను కొనుగోలు చేయవద్దని పి ఎల్ పి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ పి ఎల్ పి యాదవ్ సూచించారు.ఐదు సంవత్సరాలకు పైపు మార్చమని రూల్స్ ఉన్నాయనీ, ఏమాత్రం వాసన వచ్చినా వెంటనే మీ గ్యాస్ డీలర్ కు ఫోన్ చేసి పరిష్కరించుకోవాలని, పైపు కండిషన్ ను పరిశీలించుకుంటూ రాత్రిపూట రెగ్యులేటర్ ను ఆపి ఉంచాలని గృహిణులు, వినియోగదారులను కోరారు.

## రాక్ వెల్ స్కూల్ లో ఘనంగా క్యాబినెట్ ఓత్ సెర్మనీ






అగ్ని న్యూస్,మార్కాపురం(ఆగస్ట్ 30): రాక్ వెల్ స్కూల్ నందు స్టూడెంట్ కేబినెట్ ఓత్ సెర్మనీ శనివారం నిర్వహించారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్ స్థానాలతో పాటు స్కూల్ కౌన్సిల్ కు జరిగిన ఎన్నికల్లో 1 వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ , కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస రెడ్డి హాజరై స్కూల్ విద్యార్థులను అభినందించారు.విద్యార్థిని విద్యార్థులందరూ విద్యతో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. స్కూల్ డైరెక్టర్ వెన్న నాగార్జున రెడ్డి సింధుజ సుర, ప్రిన్సిపాల్ నవీన్, వివిధ రంగాలలో రాణించిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో రాక్వెల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అడ్మిన్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ఎఫ్ఏసి యం పి డి ఓ గా బాధ్యతలు స్వీకరించిన మరియదాసు



అగ్ని న్యూస్,పుల్లల చెరువు(ఆగస్ట్ 30): పుల్లలచెరువు మండలం ఎఫ్ ఏ సి యం పి డి ఓ గా బాధ్యతలు స్వీకరించిన యం.మరియదాసు ను ఐటి వరం మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు.యం పి టి సి పోట్ల గోవింద్, సొసైటీ చైర్మన్ పాతకోటి రామిరెడ్డి, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేడికొండ లక్ష్మీనారాయణ, సోమేపల్లి వెంకట సుబ్బారావు, ఎంపీటీసీ పెద్దింటి వెంగయ్య, పాతకోటి అంజిరెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి,మాజీ వైస్ ప్రెసిడెంట్ చిరదల రవి, కేసనపల్లి బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ సహాయకులు రమణయ్య పదవీ విరమణ కార్యక్రమం




అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్ట్ 30): పదవి విరమణ పొందిన సీనియర్ సహాయకులు రమణయ్య ను వెలుగొండ ప్రాజెక్ట్ యూనిట్ కార్యాలయ సిబ్బంది శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్వీ సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయంలో ఏ సమస్య వచ్చినా మన సమస్యగా మార్చుకొని వచ్చిన వారిని సంతోషంగా పంపడం ఆయన ఆనవాయితీ అని ఇలాంటి ఉద్యోగి రిటైర్డ్ కావడం మా కార్యాలయానికి తీరని లోటు అని వ్యాఖ్యానించారు. ఎన్జీవో అసోసియేషన్ నాయకులు శ్రీనివాస్ శాస్త్రి మాట్లాడుతూ ఇప్పటివరకు 33 సంవత్సరాలుగా రెవిన్యూ డిపార్ట్మెంట్లో పనిచేసి పదవి విరమణ పొందుతున్న రమణయ్య కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలను వెంటనే అందేలా చూడాలని అధికారుల ను కోరారు. ఎన్జీవో అసోసియేషన్ సెక్రటరీ వి శ్రీనివాస్ మాట్లాడుతూ పదవి విరమణ పొందిన రమణయ్య, రిటైర్డ్ అయినప్పటికీ మా జీవితాంతం మీకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని మాతో ఏమైనా పని ఉంటే ఎప్పుడైనా ఫోన్ చేసినా వెంటనే వచ్చి మీకు అందుబాటులో ఉంటామని,శేష జీవితం ప్రశాంతంగా ఉండాలని కోరారు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గోపాలుని హరిహరరావు మాట్లాడుతూ రమణయ్య 33 సంవత్సరాలు రెవిన్యూ డిపార్ట్మెంట్ లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉద్యోగం చేశారని ఆయన మంచి తనమే ఆయనను ముందుకు సాగించిందని, రిటైర్డ్ అయినప్పటికీ మీరు ప్రశాంతమైన జీవితం గడపాలని అవకాశం ఉన్నంత వరకు పుణ్యక్షేత్రాలను దర్శించుకుని దైవ నామస్మరణతో ఆధ్యాత్మికంగా జీవితం గడపాలని సూచించారు. కార్యక్రమంలో ధూళిపాళ్ల మధు,అనఘ మల్లయ్య పలువురు రెవెన్యూ అధికారులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

RK అగ్నిన్యూస్ The Power Of Truth

31 ఆదివారం , ఆగష్టు 2025

## తర్లుపాడు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్




- పెండింగ్ కేసులపై అధిక దృష్టిసారించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలి
- రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి
- సిబ్బంది విధుల పట్ల అంకిత భావంగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

అగ్ని న్యూస్,తర్లుపాడు (ఆగస్ట్ 30): తర్లుపాడు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ శనివారం ఆకస్మికంగా సందర్శించి, సిబ్బంది పనితీరును, పోలీస్ స్టేషన్ స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డులు, కేసుల పురోగతి, క్రైమ్ మ్యాప్, మహిళ సహాయక కేంద్రం, సిడి ఫైల్స్, సిబ్బంది పని తీరును జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. శాంతి భద్రతలను మరింత పటిష్టం చేయడానికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికితీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి పలు సూచనలు తెలియచేసారు.పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. కేసుల నమోదులో,దర్యాప్తులో జాప్యం లేకుండా వేగంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, ముఖ్యంగా మహిళలు, పిల్లలపై జరిగే నేరాల విషయంలో వేగవంతమైన దర్యాప్తు చేసి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని సూచించారు.సి సి టి ఎన్ ఎస్ లో ఎఫ్ఐఆర్ మొదలు ఛార్జ్ షీటు, డిస్పోజల్ వరకు అన్ని డాక్యుమెంట్స్ ను అప్లోడ్ చేయాలని సూచించారు. నేరాల కట్టడికి గస్తి ముమ్మురం చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరంతర గస్తీ నిర్వహించేటట్లు, నైట్ బీట్ డ్యూటీ చేస్తున్న సిబ్బందిని తరచూ అప్రమత్తంగా చెయ్యాలని,డయల్-112, శక్తి కాల్స్ ఫిర్యాదులు రాగానే వెంటనే స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేటట్లు చూడాలని, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దృష్టి సారించాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై తగు చర్యలు తీసుకోవాలని, దొంగతనాల నివారణ కొరకు పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు.పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిరంతరం శిక్షణ పొందుతూ, తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని, ప్రజలతో మర్యాదగా, స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. పోలీస్ వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని పెంచేలా ప్రవర్తించాలన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలను పర్యవేక్షించడంలో గ్రామ పోలీసు అధికారుల పాత్ర చాలా ముఖ్యమైనదని, వారి సేవలను సమర్థవంతంగా వినియోగించు కోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలను భాగస్వామ్యం చేయడం వల్ల నేరాల నియంత్రణ సులభతరం అవుతుందని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని,విద్యార్థిని గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, గంజాయి మాదకద్రవ్యాల పై, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించాలని, పండుగలు, ఉత్సవాల సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పోలీసు స్టేషన్ కు ఫిర్యాదు చేయుటకు వచ్చే ఫిర్యాదు దారులపట్ల, మీకోసం కార్యక్రమానికి వచ్చే బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి యొక్క సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పీ సూచించారు.జిల్లా ఎస్పీ వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, తర్లుపాడు ఎస్సై బ్రహ్మనాయుడు, సిబ్బంది ఉన్నారు.

## లక్ష్యం నేరవేరని దాతల దాతృత్వం







- ఒకప్పుడు లక్షలు, నేడు కోట్లు
- పొదిలి ఆర్టిసి అధికారుల నిర్లక్ష్యం
- నిరుపయెగంగా ఆర్టిసి బస్ షెల్టర్
- ప్రైవేట్ వాహనాల పార్కింగ్ గా మారిన వైనం

అగ్నిన్యూస్,పొదిలి(ఆగస్ట్30): ఆర్టిసి డిపొ పరిధిలోని రథంరొడ్ లో ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ నిష్ప్రయోజనంగా మారింది.దాతల దాతృత్వంతో ఉచితంగా అత్యంత విలువైన భూమి ఆర్టిసికి ఇచ్చినా ఉపయోగం లేక ప్రైవేటు వాహనాల షెల్టర్ గా మారింది.వాసవి కాంప్లెక్స్ సమీంపలోని ఆర్టిసి బస్ షెల్టర్ కు బస్సులు రాక ప్రయాణికులు పెద్ద బస్టాండ్ కు రావలసిన పరిస్థితి నెలకొంది.ఇక్కడికి బస్సుల రాక పోకలవల్ల ఆప్రాంతం అభివృద్ధి చెంది ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని నాటి పెద్దలు భావించి ఆర్టీసీకి కొట్ల రూపాయల స్దలం ఉచితంగా ఇచ్చారు.ఆర్టిసి అధికారులు బస్ షెల్టర్ అయితే నిర్మించారుగాని బస్సుల రాకపొకలు లేక పొవడంతో యధాస్థితి నెలకొంది.దాతల కాంక్ష, ప్రయాణికుల వాంచ ఆర్టిసి అధికారులు పరిగణలోకి తీసుకొక పొవడంతో ఈ సమస్య నెలకొంది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దాతలు ఇచ్చిన స్దలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం ఉపయెగించాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

## ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమ విజయవంతం చేయాలి



అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్30): స్థానిక ఎస్సీ బీసీ కాలనీలోని డ్వాక్రా బజార్,వెలుగు కార్యాలయం నందు ఉల్లాస్ అక్షరాంధ్ర వాలంటీర్ టీచర్లకు వెలుగు, వయోజన విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ నిరక్షరాస్యులైన వారిని గుర్తించి వారికి అక్షర అభ్యాసం నేర్పించి డిజిటల్ లిటరసి ద్వారా సాంకేతిక విద్య ఆర్థిక పరమైన లావాదేవీలు నిర్వహించుకొనుటకు వారికి ఉపయోగపడే విధంగా వాలంటీర్ లు టీచర్లు చక్కగా పనిచేసి ఈ కార్యక్రమమును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 ఎమ్ఈఓ 2 మాట్లాడుతూ మండలంలో ఈ శిక్షణా కార్యక్రమానికి అవసరమైన చోట పాఠశాలల ను ఉపయోగించు కొనుటకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. వయోజన విద్య శాఖ సూపర్వైజర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ మండలంలో 3600 మంది నిరక్షరాశులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి వెలుగు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సహకారంతో వాలంటీర్ టీచర్ల ద్వారా స్వచ్ఛంధంగా ప్రతిరోజు సాయంకాలం రెండుగంటలపాటు బోధించి సాంకేతిక పరిజ్ఞానం సెల్ఫోన్ ద్వారా అభ్యాసకులకు స్నేహపూర్వకమైన అక్షర అభ్యాసం చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం దుగ్గెం పిచ్చయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమమును చక్కగానిర్వహించి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 రామదాసు నాయక్, ఎంఈఓ 2 శార్వాణి, ఏపీఓ నాగరాజు, వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు నాగయ్య, గోపాల్ రెడ్డి , వెంకటేశ్వర్లు ,మనోకుమారి అకౌంటెంట్ నాగమణి, మండలంలోని వివోఏలు, వాలంటీర్ టీచర్లు పాల్గొన్నారు.

## మిట్టమీదిపల్లె సొసైటీ బ్యాంకు చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన గొలమారు నాసర్ రెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్ట్ 30):మండలంలోని మిట్టమీదపల్లె సొసైటీ బ్యాంకు చైర్మన్ గా గొలమారు నాసర్ రెడ్డి శనివారం పూర్తిస్థాయిలో అధికారుల సమక్షంలో అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెయిడ్ సెక్రటరీ శ్రీనివాస్, డైరెక్టర్లు తుమ్మ వెంకటేశ్వర్ రెడ్డి, దూదేకుల హుస్సేన్ పాల్గొన్నారుఅనంతరం పలువురు నాసర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.

## విద్యార్థి సంఘ నాయకులకు సన్మానం




అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఆగస్టు30): పెద్దారవీడు మండలంలోని కేంద్రీయ విద్యాలయం, రాజంపల్లిలో ఇన్వెస్టీచర్ సెర్మనీ వేడుకలు విద్యాలయం ప్రిన్సిపల్ కర్తార్ సింగ్ గుర్జార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా పెద్దారవీడు మండల విద్యాశాఖ అధికారి ప్రగడ శ్రీనివాసులు పాల్గొని పాఠశాల విద్యార్థి సంఘ నాయకులుగా ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జీలు తొడిగి సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థి సంఘ నాయకులు తోటి విద్యార్థులతో మమేకమై అందరి మన్నలను చూరగొనాలని విద్యార్థి సంఘ నాయకులుగా ఎన్నికైన వారిని బ్లెస్సింగ్స్ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఏవోగా బాధ్యతలు చేపట్టిన జాఫర్ ఆలి బేగ్

### ఘనంగా అభినందించిన ఎంపీడీవో జాన్ సుందరం

అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఆగస్ట్30):మండల పరిషత్ కార్యాలయం నందు ఏవో గా భాద్యతాలు స్వీకారించిన యం.జాఫర్ అలీ బేగ్ ను ఎంపీడీవో జాన్ సుందరం, కార్యాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వృత్తిపరంగా నిబద్ధత గా పని చేసే సీనియర్ అసిస్టెంట్ జాఫర్ ఆలి బేగ్ ప్రమోషన్ పైన ఏవోగా పెద్దారవీడు మండలానికి రావడం సంతోషకరమని జాన్ సుందరం తెలిపారు.

## వ్యక్తులకు స్వేచ్ఛ,న్యాయం అందించడమే పౌరహక్కుల ధ్యేయం



అగ్నిన్యూస్,తర్లుపాడు(ఆగస్ట్30): వ్యక్తులకు స్వేచ్ఛ,న్యాయం అందించడమే పౌరహక్కుల ధ్యేయం అని తహసీల్దార్ కెకె కిషోర్ కుమార్ తెలిపారు. మండలం లోని సూరేపల్లి గ్రామం లో పౌరహక్కుల దినోత్సవాన్ని తహసీల్దార్ కెకె కిషోర్ కుమార్, ఎంపీడీఓ బి చంద్రశేఖర్ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పౌర హక్కులు అంటే పౌరులందరికీ లభించే స్వేచ్ఛలు హక్కులు, వీటిలో శారీరక, మానసిక సమగ్రత, వివక్ష నుండి రక్షణ, వాక్ స్వాతంత్ర్యం, మత స్వేచ్ఛ, సభ స్వేచ్ఛ వంటివి ఉంటాయి. ఈ హక్కులను రాజ్యాంగం లేదా చట్టాలు రక్షిస్తాయి, వ్యక్తులు తమ దేశంలో స్వేచ్ఛగా, గౌరవంగా జీవించడానికి ఇవి అవసరం అని ప్రతి పౌరునికి జీవించే హక్కు, శారీరకంగా సురక్షితంగా ఉండే హక్కు ఉంటుంది. జాతి, మతం, లింగం వంటి ఏ కారణంతోనైనా వివక్ష చూపకుండా రక్షణ కల్పిస్తుందని అన్నారు. ఈకార్యక్రమం లో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీ రెడ్డి, సూపర్ వైజర్ లక్ష్మి పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి వసంతమ్మ



అగ్ని న్యూస్,పొదిలి (ఆగస్ట్ 30): పొదిలి పట్టణములో గతంలో అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స తీసుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన సహాయనిది చెక్కులను శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సతీమణి వసంత లక్ష్మి స్వయంగా ఇంటికి వెళ్లి పరామర్శించి పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న వారిలో వారిలో పొదిలి టౌన్ తోట నరేష్ కు 40,000 రూపాయలు,షేక్ సలకనూతల పెద్ద మౌలాలికి 46,341 రూపాయలు, కాటూరి రత్తమ్మకి 56,441 రూపాయలు,చేరెడ్డి సుబ్బారావు కు 25,166 రూపాయలు,షేక్ జిలానికి 36,250 రూపాయలు,నాగినేని మైథిలికి 21,084 రూపాయలు, పొదిలి వెంకటేశ్వర్లుకు 48,264 రూపాయలు,షేక్ మదార్ వలికి 37,205 రూపాయలు,తనుబుద్ది శ్రీనివాసులుకి 60,000 రూపాయలు, మొత్తం 3,70,751 రూపాయల చెక్కులు అందజేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## గణనాథులను దర్శించుకుని అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్ట్ 30):వినాయక చవితి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని బ్రిటన్ రోడ్డు లో గల కోటగడ్డ వినాయకుడు, శర్మ వీధి జువ్విళ్ళబావి గణేష్ ఆలయ ప్రాంగణంలో, కుమరాంకట్ట సెంటర్లో జరిగిన వినాయక చవితి వేడుకల్లో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.



## జిల్లా కు గర్వకారణం గా నిలిచిన అంజన

అగ్ని న్యూస్, దోర్నాల (ఆగస్ట్ 30): మండలం లోని రామచంద్రకోట గ్రామానికి చెందిన కర్రా అంజన షణ్ముఖ ప్రియ (వసంతా జూనియర్ కళాశాల విద్యార్థిని) ఆర్ఐఈసిఈఈ 2025 కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లో అద్భుత ఫలితాలు సాధించింది. ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ ఫిజిక్స్, మ్యాథ్స్, కెమిస్ట్రీ విభాగాల్లో రాష్ట్ర 1వ ర్యాంక్, ఇంటిగ్రేటెడ్ బీఈడ్ ఫిజికల్ సైన్స్ లో రాష్ట్ర 2వ ర్యాంక్, ఆల్ ఇండియా 24వ ర్యాంక్, బీఈడ్ జనరల్ విభాగంలో రాష్ట్ర 2వ ర్యాంక్, ఆల్ ఇండియా 25వ ర్యాంక్ కైవసం చేసుకుంది. ఎటువంటి కోచింగ్ లేకుండానే తల్లిదండ్రులు, అధ్యాపకుల మార్గదర్శకత్వంలో ఐదు విభాగాల్లో సీటు సాధించడం విశేషం. తల్లిదండ్రులు కర్రా వెంకట సుబ్బారెడ్డి (లెక్చరర్), కర్రా మంగమ్మ (టీచర్), కళాశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేశారు.

## వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గా మురారి



అగ్ని న్యూస్, తర్లుపాడు (ఆగష్టు 30):వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గా తర్లుపాడు మండలం కారుమాను పల్లె గ్రామానికి చెందిన మురారి వెంకటేశ్వర్లు ను నియమించారు. మురారి గతంలో రెండుసార్లు రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గా, ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిశీలకులు గాను, రెండు సార్లు మండల పార్టీ అధ్యక్షుడిగా పని చేశారు.పార్టీ ఆదేశించిన ప్రతీ కార్యక్రమం లో క్రమం తప్పకుండా పాల్గొని పార్టీని బలోపేతం చేయుటకు నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా మురారి మీడియా కు తెలిపారు. అధికార ప్రతినిధి గా తనకు అవకాశం కల్పించిన నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు కి, మురారి ధన్యవాదాలు తెలిపారు.



# గిరిజన హక్కుల పరిరక్షణ పై అవగాహన కార్యక్రమం



అగ్ని న్యూస్, గిద్దలూరు (ఆగష్టు 30): గిద్దలూరు మండలం కృష్ణంశెట్టిపల్లె సమీపంలోనీ శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవాలయం దగ్గర న్యాయ సేవ శిబిరం కార్యక్రమంలో నాల్స పథకం ( గిరిజన హక్కుల పరి రక్షణ అమలు) సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు కార్యక్రమంను అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా జడ్జ ఏ.భారతి, గిద్దలూరు జూనియర్ సివిల్, క్రిమినల్, కోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయమూర్తి భారతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొదటగా రెవిన్యూ, పోలీస్ ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ శాఖ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ లను జిల్లా న్యాయమూర్తి భారతి ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిజన హక్కుల రక్షణ మరియు వారికి అమలవుతున్న పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనులకు షెడ్యూల్ తెగలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల కార్యక్రమాల గురించి పోలీస్ శాఖ నుంచి ఏమేం సేవలు అందుతున్నాయి . రెవిన్యూ శాఖ అధికారులు ఏఏ సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారు వాటి విధివిధానాల గురించి వివరించారు .ఇంకా అటవీ ప్రాంతంలో కొన్ని తెగల వాళ్ళు ఆధార్ కార్డు పాఠశాలకు విద్యార్థులు వెళ్తున్నారా లేదా వారికిఅందుతున్న ఆరోగ్య పరిస్థితుల గురించి వారికి పేదరికం అడ్డు రాకూడదు ప్రతి ఒక్కరికి అన్ని రకాల సేవలు అందాలి వాటి లక్ష్యంగా మండల న్యాయ సేవా సంస్థలు కూడా పనిచేస్తున్నాయని తెలిపారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి ఇస్మాయిల్ షరీఫ్ మాట్లాడుతూ షెడ్యూల్ తెగలకు లభిస్తున్న సేవల గురించి మరియు ప్రస్తుతం బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయి వాటిని అరికట్టడమే ముఖ్య ఉద్దేశం వాటి వల్ల చాలా అనర్థాలు జరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని న్యాయమూర్తులు ,అద్వకేట్లు, పోలీస్ డిపార్ట్మెంట్, రెవిన్యూ డిపార్ట్మెంట్, అధికారులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా గణేష్ నిమజ్జన కార్యక్రమం



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (ఆగష్టు 30): పట్టణంలో వినాయక చతుర్థి సందర్భంగా ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జన కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. పట్టణంలోని బంగారు వర్తకుల వీధి విగ్రహాలను నిమజ్జన కార్యక్రమానికి తరలించారు. ఈ సందర్భంగా గత మూడు రోజుల నుండి నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం మేళతాళాలతో డీజేలతో విగ్రహాలను త్రిపురాంతకం తరలించారు. భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేపట్టారు.



# పల్లె నిద్ర కార్యక్రమం లో ఎస్ఐ శ్రీరాం



అగ్ని న్యూస్, కనిగిరి (ఆగష్టు 30): కనిగిరి ఎస్ఐ శ్రీరాం శనివారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం లో పాల్గొన్నారు. పట్టణం లోని శివ నగర్ కాలనీ లో ఆయన పాల్గొని, స్థానికులతో మమేకమయ్యారు. దొంగతనాల గురించి, కొత్త వ్యక్తులు వస్తే ఎలా ఉండాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు.రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. మహిళలపై నేరాల గురించి వివరించారు. మత్తు పదార్ధాలు అనర్ధాల గురించి అవగాహన కల్పించారు.

## జడ్జీ లను దూషించిన కోర్టు అటెండర్ కు

# 14 రోజులు రిమాండ్




అగ్ని న్యూస్, గిద్దలూరు జడ్జి లకు ఆకాశ రామన్న ఉత్తరాలు రాసి అసభ్య పదజాలంతో దూషించిన గిద్దలూరు కోర్టు అటెండర్ వెంకట రెడ్డికి 14 రోజులు రిమాండ్ ను జూనియర్ సివిల్ జడ్జి ఓంకార్ శనివారం విధించారు. జడ్జిలను అసభ్య పదజాలంతో దూషించినట్లు ప్రాథమిక ఆధారాలు లభ్యం కావడంతో గిద్దలూరు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ భరత్ చంద్ర ఫిర్యాదు మేరకు న్యాయమూర్తి ఓంకార్ రిమాండ్ విధించారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)